ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 17.06.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గం లో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

2. రైతుల సంక్షేమమే ధ్యేయం గా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా , యూరియా సహ్ అన్ని ఎరువులను సకాలంలో అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

3. తెలంగాణ సరిహద్దు గ్రామాల రక్షణకు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సానుకూల హామీ ఇచ్చిందని బీఆర్ఎస్ శాసనసభ పక్ష ఉప నేత హరీష్ రావు హర్షం వ్యక్తం చేశారు.

4. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు మిశ్రమ వాతావరణ పరిస్థితులు కొనసాగనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**సీఎం**

రంగారెడ్డ జిల్లా, ఆరుట్లలో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తెలంగాణ భవిష్యత్తు అద్దాల మేడల్లో గానీ , రంగుల గోడల్లో గానీ కాకుండా తరగతి గదుల్లోనే ఉందని ప్రభుత్వం విశ్వసిస్తోందన్నారు. విద్యా కమిషన్ సిఫార్సుల మేరకు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ

నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు.

**బైట్ - రేవంత్ రెడ్డి**

అంతకుముందు ముఖ్యమంత్రి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటి , డాన్స్ మ్యూజిక్ రూమ్‌లను సందర్శించారు. ఫుట్‌బాల్ మైదానంలో విద్యార్థులతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు.

పిటిసి, హైదరాబాద్

**తుమ్మల**

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని , రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా సహా అన్ని ఎరువులను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ఫెర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా పంపిణీ , టోల్-ఫ్రీ సేవలు, వాతావరణ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

డెస్క్

**భట్టి**

రాష్ట్రంలోని చిన్న సివిల్ కాంట్రాక్టర్ల సమస్యల పట్ల ప్రజా ప్రభుత్వం అత్యంత మానవీయ కోణంలో స్పందిస్తోందని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజాభవన్ లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు , సివిల్ కాంట్రాక్టర్లు విక్రమార్కను కలిసి తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. చిన్న కాంట్రాక్టర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునే ఆర్థిక శాఖ ప్రతినెలా నిరంతరాయంగా బిల్లులను చెల్లిస్తోందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వారికి గుర్తు చేశారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన సానుకూల

హామీతో తాము సంతృప్తి చెందామని , ఈనెల 18న చేపట్టదలచిన 'చలో హైదరాబాద్ ' కార్యక్రమాన్ని వాయిదా వేసుకుంటున్నట్లు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది.

డెస్క్

**ఆర్టీసి బస్సులో మంత్రుల ప్రయాణం**

తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం అన్ని రకాలుగా విద్య , వైద్యం, ఉపాధి, సంక్షేమం ప్రజలకు అందేవిధంగా చర్యలు తీసుకుంటుందని బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు లో ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... మహాలక్ష్మి పథకం అమలు తర్వాత బస్సులలో ఆర్టిసి ప్రయాణికుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కొత్త బస్సులు కొనుగోలు చేశామని తెలిపారు.

**బైట్ ... పొన్నం ప్రభాకర్, మంత్రి**

**పిటిసి, కరీంనగర్**

**అజారుద్దీన్**

హైదరాబాద్ లోని గాంధీభవన్ లో మంత్రులు నిర్వహించే ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం ఈరోజు తిరిగి ప్రారంభమైంది. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఈరోజు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించిన మంత్రి అజారుద్దీన్ , వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

డెస్క్

**హరీష్ రావు**

పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ముప్పుపై తెలంగాణ సరిహద్దు గ్రామాల రక్షణకు పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ సానుకూల హామీ ఇచ్చింది. బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సమర్పించిన వినతిపత్రంపై స్పందించిన PPA.. తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు , ప్రాణాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేసింది. ఈ పరిణామాన్ని స్వాగతిస్తూ బీఆర్ఎస్ నేత , మాజీ మంత్రి హరీష్ రావు 'ఎక్స్' వేదికగా హర్షం వ్యక్తం చేశారు.

పిటిసి, హైదరాబాద్

**పవన్ కల్యాణ్ పరామర్శ**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈరోజు హనుమకొండలో పర్యటించారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న 17 ఏళ్ళ నిరంజన్ అనే అభిమానిని పరామర్శించారు. అభిమాని చేతిపై ముద్దుపెట్టి ఆప్యాయంగా పలకరించారు. అతని ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చేసారు. నిరంజన్ తల్లికి క్యాంటీన్ ఏర్పాటు చేయిస్తానని , పాప చదువుకు అయ్యే ఖర్చు భరిస్తానని హామీ ఇచ్చారు.

పిటిసి, వరంగల్

**రగ్బీ**

హెచ్.ఎస్. బి.సి రగ్బీ ప్రీమియర్ లీగ్ ను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. . క్రీడలను ప్రోత్సహించే , యువ అథ్లెట్లకు స్పూర్తినిచ్చే భారతదేశ క్రీడా రంగాన్ని బలోపేతం చేసే ప్రతి ప్రయత్నానికి మద్దతు ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. రగ్బీ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహించడానికి హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి , ఎండి సోనీ బాలాదేవి , నిర్వాహకులు పాల్గొన్నారు.

డెస్క్

**యోగా షెడ్యూల్డ్ బైట్**

12వ అంతర్జాతీయ యోగ దినోత్సవా న్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి, ప్రాథమిక పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు . నిర్మల్ జిల్లా ఇంచార్జ్ ఆయుష్ వైద్యాధికారి నారాయణ ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్ ... నారాయణ, ఆయుష్ వైద్యాధికారి

పిటిసి, నిర్మల్

**యోగా షెడ్యూల్ బైట్**

ప్రజలలో ఆరోగ్యంపై శ్రద్ధ, భక్తి పెరగడంతో యోగా ద్వారా సాంత్వన పొందుతున్నారని నల్లగొండ జిల్లా ఆయుష్ విభాగం యోగా శిక్షకులు శివకుమార్ అన్నారు. ఆయన ఆకాశవాణి తో మాట్లాడుతూ...

బైట్ ... శివకుమార్, యోగా శిక్షకులు

పిటిసి, నల్గొండ

**వాతావరణం**

రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు మిశ్రమ వాతావరణ పరిస్థితులు కొనసాగనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈరోజు ఆదిలాబాద్ , కుమురం భీమ్ ఆసిఫాబాద్ , నిజామాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం తదితర జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. హైదరాబాద్ , రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు , మెరుపులతో కూడిన జల్లులు కురిసే సూచనలు ఉన్నాయని పేర్కొంది.

పీఎన్

**సమీక్ష**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ , వరంగల్ ఎయిర్‌పోర్టు అభివృద్ధిపై ఉన్నతాధికారులతో కీలక సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్-పుణె రైల్వే మార్గంలో వికారాబాద్ అనంతగిరి దగ్గర స్టేషన్ ఏర్పాటు చేసి , అక్కడి నుంచి ఐటీ హబ్‌కు రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అలాగే హైదరాబాద్-బెంగళూరు హైస్పీడ్ రైల్వే లైన్‌ను ఫ్యూచర్ సిటీ , మన్ననూర్, సోమశిల మీదుగా టూరిజం ప్రాంతాలను కలుపుతూ ప్లాన్ చేయాలన్నారు. మరోవైపు, వరంగల్ ఎయిర్‌పోర్టులో కాకతీయ సామ్రాజ్య వారసత్వ సంపద ఉట్టిపడేలా డిజైన్లు ఉండాలన్నారు.

డెస్క్

**సహకార సంఘాలకు ఎన్నికలు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా చేనేత శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్ తెలిపారు. జిల్లాలో మొత్తం 11 సంఘాలు ఉన్నాయని దశల వారీగా ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పిటిసి, సిరిసిల్ల

**ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం**

నాగర్‌కర్నూల్ జిల్లా, తూడుకుర్తిలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమా నికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారం చేస్తోందన్నారు.

**పిటిసి, నాగర్‌కర్నూల్**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ**

సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ , ప్రజల్లో అభద్రత భావం కల్పించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ హెచ్చరించారు.

అనుమానస్పద వ్యక్తులు, ఆకతాయిల సమాచారాన్ని ఫోటోలు, వీడియోలు తీసి 87 12 68 60 26 నెంబర్ కు పంపాలని, అలా సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

పిటిసి, నల్గొండ

**రాయితీ విత్తనాలు, రసాయనాలు**

జిల్లాలోని రైతులకు పత్తి పంట సాగుకు అవసరమైన రాయితీ విత్తనాలు , రసాయనాలు అందుబాటులో ఉన్నాయని ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి తెలిపారు. రైతులు సమగ్ర పంటల యాజమాన్య పద్ధతిలో విత్తనాలు నాటి అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు.

**పిటిసి, ఆసిఫాబాద్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్**

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సహా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చే యాలి జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.

**పీటీసీ- భద్రాద్రి కొత్తగూడెం**

**టామ్ కామ్**

జర్మనీలో ఫిజియోథెరపిస్ట్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు 'తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ' (టామ్ కామ్) మేనేజింగ్ డైరెక్టర్ కాంతి వెస్లీ ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తింపు పొందిన సంస్థ నుండి డిప్లొమా ఇన్ ఫిజియోథెరపీ, బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ లేదా మాస్టర్ ఆఫ్ ఫిజియోథెరపీ పూర్తి చేసి ఉండాలన్నారు.

పీఎన్

**చిన్నారులు అస్వస్థత**

రాజన్న సిరిసిల్ల జిల్లా, కేసీఆర్ నగర్ కాలనీకి చెందిన చిన్నారులు పానీపూరి తిని అస్వస్థతకు గురయ్యారు. కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు కాగా కుటుంబ సభ్యులు సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

పిటిసి, సిరిసిల్ల

**జనగామ**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి , ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈరోజు బండ్లగూడెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల విద్యా నైపుణ్యాలను మరింత మెరుగుపరిచేందుకు ఏర్పాటు చేసిన ఆన్ అకాడమీ ఆన్‌లైన్ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు.

పిటిసి, జనగామ